# నల్లమోతు శ్రీధర్

# ఇటేషన్స్




FOR SKILLS DEVELOPMENT

# రిలేషన్స్

## నల్లమోతు శ్రీధర్

**VASIREDDY PUBLICATIONS**
B-2, Telecom Qtrs, Kothapet,
Hyderabad - 500060 Ph: 9000528717

**RELATIONS**
**NALLAMOTHU SRIDHAR**

© Author

ISBN: 978-81-924128-3-2
Vasireddy publications No: 9

**Price: Rs. 100/-**

*First Edition:* 11th April 2015

*For copies:*
All leading book stores
*For e-book: www.kinige.com*

*Publisher Contact:*
Vasireddy Publications,
B-2, Telecom Qtrs, Kothapet
Hyderabad - 500060
Ph: 90005 28717

*Cover Concept & Design*
**G.. Vinod kumar**
www.gvkgraphics.com

*Page Layout*
**Kiran Dasari**

*Printed at*
**Om Sai Graphics,**
Narayanaguda, Hyderabad.

***Nallamothu Sridhar***
Editor, Computer Era Magazine

email : sridharcera@gmail.com
website : computerera.co.in
fb : facebook.com/nallamothusridhar
youtube : youtube.com/nallamothu
Google + : sridharcera
Skype : sridharcera



## నా మాట

*తనని తాను శోధించుకోవడం మొదలెట్టిన ప్రతి మనిషీ మహాత్ముడవుతాడు. కానీ ముక్కు మూసుకుని తనని తాను శోధించుకుంటూ కూర్చోవడానికి క్షణం కూడా తీరిక లేని జీవనశైలిలో మనల్ని ఆవిష్కరించుకోవడానికి సులువైన మార్గం ఏదైనా ఉందీ అంటే ప్రతి క్షణం మన మెదడు పొరల్లో రసాయనిక చర్యల ద్వారా బుద్ధి ద్వారా ప్రేరేపితమై ఉత్పత్తి అయ్యే ఆలోచనా స్రవంతిపై ఓ కన్నేసి ఉంచడమే. దీనికి తీరిక అవసరం లేదు. కొద్దిపాటి నిశితమైన గమనింపు చాలు. అన్నీ అర్థమవుతాయి. మన నోటి నుంచి వచ్చే మాటల దగ్గరనుంచి.. మన మనస్సులో ఓ చోట ప్రారంభమై సుడులు తిరుగుతూ ఓ మనోవికారంగా బయటపడే ఆలోచనల వరకూ అన్నింటి గమనమూ స్పష్టంగా తెలుస్తుంది.*

*ఈ ప్రజ్ఞ చాలు, జీవితాన్ని అద్భుతంగా ఆస్వాదించడానికి.. హృదయాన్ని స్వచ్ఛంగా ఉంచుకుని అందరితో జీవితాంతం సంతోషంగా ఉండడానికీ.. అలాగే లౌకిక జీవితంతో సరి పెట్టుకోకుండా అంతర్లీనంగా ఓ గమ్యం వైపు సాగిపోవడానికీ ఈ స్పష్టత ఎంతో పనికొస్తుంది. వెక్కి వెక్కి ఏడ్వాల్సి వచ్చిన అనుభవాల వల్లనైతేనేమి.. నాకెదురైన*

మనుషులూ, పరిస్థితుల వల్లనైతేనేమి చాలా చిన్న వయసులోనే జీవితం చాలా అర్థమైంది.

నా జీవితం నా కళ్లెదుట సినిమాలా కనిపిస్తున్నప్పుడు అనిపించే ఒకే ఒక ఫీలింగ్... లైఫ్ చాలా సింపుల్ అని. మనమే మన పైత్యాలతో, వాటి ద్వారా వచ్చే పరిణామాలతో క్లిష్టతరం చేసుకుంటున్నాం. మన ఆలోచనలు తిన్నగా ఉండవు. మన వ్యక్తిత్వం తిన్నగా ఉండదు. మన రిలేషన్లు బలంగా ఉండవు. ప్రకృతితో అటాచ్మెంట్ అనేదే ఉండదు.. రకరకాల విషపు ఆలోచనల్ని హృదయం నిండా నింపుకుని అభద్రత మధ్య బతుకుతున్న వారికి చాలా చెప్పాలనిపించింది. ఆ చెప్పాలనిపించిందంతా ఈ పుస్తక రూపంలో మీకు అందించడం జరుగుతోంది.

అన్నీ గెలవడమే విజయం కాదు.. చాలా వ్యక్తిత్వ వికాస పుస్తకాలు గెలవడం గురించే చెప్తాయి. జీవితంలో గెలుపొక్కటే ఉండదు. ఓటమీ ఉంటుంది. ఓటమే కాదు.. గెలుపు ఓటములకు మధ్య రకరకాల భావ సంఘర్షణలు ఉంటాయి. వాటిని ఏ పుస్తకమూ పెద్దగా స్పృశించదు. కానీ ఈ పుస్తకంలో అవి కళ్లకు కట్టినట్లు చూపించబడతాయి. మనిషి పుట్టీ.. చనిపోవడం ఓ జీవితం అనుకుంటే ఆ జీవితాన్ని ఏ మానసిక స్థితిలోనైనా సంతోషంగా ఉంచేలా.. పరిపక్వతతో మెలిగేలా ఆలోచింపజెయ్యడమే ఈ పుస్తకం యొక్క ప్రధానోద్దేశం. నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ అర్థాంతరంగా తనువు చాలించుకుంటున్న యువతరం మొదలుకుని.. పచ్చని కాపురాల్ని కూలగొట్టుకుంటున్న దంపతుల వరకూ.. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే పుస్తకం ఇది. ఈ పుస్తకం చదివితే కచ్చితంగా మీ ఆలోచనా సరళి మారుతుందన్న నమ్మకం నాకుంది. జీవితాన్ని కోల్పోయి జీరో నుంచి జీవితాన్ని నిర్మించుకున్న మనిషిగా రాస్తున్న పుస్తకం ఇది. నిలువెత్తు జీవితానికి మించిన అనుభవం అవసరం లేదనుకుంటాను... వ్యక్తిత్వ వికాసం అందరికీ బోధపరచడానికి!!

ధన్యవాదాలు!

**- నల్లమోతు శ్రీధర్**

# 1

ప్రపంచంలో చాలా మంది చాలా విషయాలు తెలుసుకో కుండానే అమాయకంగా జీవితాలు వెళ్లదీస్తున్నారు... ఇబ్బందులు పడుతున్నారు! వారికి జ్ఞానం చాలా అవసరం...!!

• • •

అదే ప్రపంచంలో చాలా మంది మితిమీరిన జ్ఞానంతోనూ.. అమాయకత్వమనేది కోల్పోయి తలలు బద్దలు కొట్టుకుం టున్నారు.. ఇక్కడ అంత జ్ఞానం అనవసరం!!

దేని గురించి జ్ఞానం కలిగి వుండాలీ, దేని పట్ల అమాయ కంగా వుండాలీ అన్నది అర్థమైతే చాలు.. జీవితం చాలా సంతోషంగా వుంటుంది!!

# 2

ఈజీగా యాక్సెసబుల్ అయిన ప్రతివారూ విలువ తక్కువవారూ కాదు..

గంభీరం ఒలకబోసే వారందరూ విలువెక్కువైన వారూ కాదు!!

బిహేవియర్ స్ట్రేటజీలతో 'విలువ' పెంచుకోవాలనుకోవడం వృధా ప్రయాస.. అది అనవసరం కూడా!

'వాల్యూ ఎసెస్‌మెంట్' అనేది మనం చేసే పనుల్ని బట్టి, మన స్వభావాన్నిబట్టి జరుగుతూ వుంటుంది కానీ.. అందరికీ దూరంగా రాజదర్పం ప్రదర్శించినంత మాత్రాన పెరిగేది కాదు.

ఏదెలా అనుకున్నా ఊపిరి వున్నన్నాళ్లూ బ్రతకాల్సింది ఈ మనుషుల మధ్యనే..! సో.. వుంటే మనుషులకు అందుబాటులో వుండి మానవత్వాన్ని ఆస్వాదించాలి కానీ.. ఓ వింత జీవిలా గిరిగీసుకుని, మన చుట్టూ అద్దాల మేడలు కట్టుకుని బ్రతికేయడం గొప్పదనం ఎలా అవుతుంది?



**'వాల్యూ ఎసెస్‌మెంట్' అనేది మనం చేసే పనుల్ని బట్టి, మన స్వభావాన్నిబట్టి జరుగుతూ వుంటుంది కానీ.. అందరికీ దూరంగా రాజదర్పం ప్రదర్శించినంత మాత్రాన పెరిగేది కాదు.**

# 3

ఏ పలకరింపు తీరేమిటో అర్థంకానంత గందరగోళం..

ఏదో సరదాకి, స్నేహపూర్వకంగా ఎవరైనా కాల్ చేస్తే.. 'ఆ చెప్పండి..' అంటూ మాటల్లో అసహనాన్ని తొక్కిపెట్టుకుని.. వాళ్లేదో అవసరానికి కాల్ చేశారనుకుని ఒకింత దబాయింపుగా.. అస్సలు ఇంట్రెస్టే లేకుండా మాట్లాడితే ఏం మాట్లాడబుద్ధవుతుంది?

మన మాటల్లోని టోనే అర్థమవుతుంది.. మనం మాట్లాడడానికి సుముఖంగా లేమని.. ఎప్పుడు ఫోన్ పెట్టేస్తారా అని చాలా అసహనంగా వున్నామని! పాపం అభాగ్యులు ఇంకేం మాట్లాడతారు?

“సరదాగా మాట్లాడేటంత టైమ్ నాకెక్కడుంది..” అనుకుంటూ లోపల్లోపల తిట్టుకుంటూ పొడిపొడిగా మాట్లాడే నాలుగు మాటలంతే.. పాపం మళ్లీ జన్మలో బుద్ధెరిగి మనకు వాళ్లు ఫోన్ చేస్తే ఒట్టు..

• • •

అదే ఎవరైనా నిజంగానే మనతో అవసరం పడి కాల్ చేస్తే.. “ఇన్నాళ్లూ గుర్తులేను.. ఇవ్వాళ అవసరం వస్తే కాల్ చేశాడు” అనుకుంటూ నిష్టూరాలు పోతాం. మామూలప్పుడు కాల్ చేస్తే మనస్ఫూర్తిగా మాట్లాడేటంత మనసూ, సమయం వుందా మనకు?

సెంటిమెంట్లనీ, ఎమోషన్లనీ మన నిష్టూరాలకూ, కోపాలకూ ఇష్టమొచ్చినట్టు వాడేసుకోవడం మహా బాగా చేతనవుతోంది.. ప్రతి ఒక్కరికీ!!

సరదాగా మాట్లాడాలనుకున్న వ్యక్తితో మాట్లాడే సమయమూ లేదు.. అవసరానికి మాట్లాడే వ్యక్తి అవసరం తీర్చడానికి.. “అతను అవసరం వచ్చినప్పుడు తప్పించి సరదాగా ఎప్పుడూ కాల్ చెయ్యలేదే” అన్న ఓ వంక.

అస్సలు మనకేం కావాలి? ఎవరికైనా క్లారిటీ వుందా?

**మన మాటల్లోని టోనే అర్థమవుతుంది.. మనం మాట్లాడడానికి సుముఖంగా లేమని.. ఎప్పుడు ఫోన్ పెట్టేస్తారా అని చాలా అసహనంగా వున్నామని! పాపం అభాగ్యులు ఇంకేం మాట్లాడతారు?**



# 4

కొన్ని అనుభవాలూ.. కొన్ని రిలేషన్లూ.. కొన్ని పాటలూ, కొన్ని సినిమాలూ.. వయస్సుతో పాటూ, అప్పటి మానసిక స్థితితో పాటూ ముడిపడి వుంటాయి.

చిన్నప్పుడు కాకా హొటల్లో విస్తరాకు వాసనని ఆస్వాదిస్తూ ఇష్టంగా తిన్న ఇడ్లీ సరిగ్గా అదే అనుభూతిని ఎప్పటికీ మిగల్చలేదేమో? మళ్లీ అదే కాకా హొటల్లో ఓ పదేళ్ల తర్వాత తింటే పాత జ్ఞాపకాలు అలమరాలోంచి తోసుకు వస్తాయేమో కానీ అప్పటి అనుభూతి మాత్రం రానే రాదు.

• • •

అలాగే బంధువుల్లో మనల్ని చాలా ఆప్యాయంగా చూసుకున్న వాళ్లో, ప్రాణ స్నేహితులో ఏళ్ల తర్వాత కన్పించినా అనుభూతులు ఆవిరైపోయి వుంటాయి.. ఏదో కొత్తగా తోస్తారు.. అంత మనస్ఫూర్తిగా కలిసిపోలేరు.

ఆలోచనల్లోనూ, జీవనశైలిలోనూ, కాలంతోనూ వచ్చిన మార్పులూ, అన్నింటికంటే ముఖ్యంగా బ్రెయిన్‌లో ఏ మారుమూలలకో 'ఆర్కైవ్' చెయ్యబడిన ఆ పాత జ్ఞాపకాలూ సాంద్రతను కోల్పోయి చాలా పేలవంగా వుంటాయి.

అందుకే మన పాత మిత్రులు కలిసినా, మన చిన్నప్పటి ఊళ్లూ, ప్రదేశాలూ తిరిగినా.. సంతోషం కట్టలు తెంచుకో వాలనిపిస్తుంది.. కానీ ఏదో కోల్పోయిన ఫీలింగ్.

"ఇదంతా ఒకప్పుడు నా ప్రపంచం" అని అన్పిస్తూనే వుంటుంది. కానీ ఆ ప్రపంచంలో మనల్ని మనం పోగొట్టుకున్న బేలతనం ఆవరిస్తుంది.

• • •

సినిమాలు, పాటలూ అంతే.. కొన్ని వయస్సుతో పాటూ, కొన్ని అమాయకత్వంతో పాటు, మరికొన్ని అవగాహనతో పాటు ముడిపడి వుంటాయి.



**ఆలోచనల్లోనూ, జీవనశైలిలోనూ, కాలంతోనూ వచ్చిన మార్పులూ, అన్నింటికంటే ముఖ్యంగా బ్రెయిన్‌లో ఏ మారుమూలలకో 'ఆర్కైవ్' చెయ్యబడిన ఆ పాత జ్ఞాపకాలూ సాంద్రతను కోల్పోయి చాలా పేలవంగా వుంటాయి.**

ప్రేమపావురాలు సినిమాతో ఉర్రూతలూగిన జనాభాని.. ఇప్పటితరం విచిత్రంగా చూస్తుంది. ఇప్పటి 'గుండె జారి గల్లంతయ్యిందే..'తో మైమరచిపోయిన జనాభాని చూసి.. ఇప్పుడు నిక్కర్లు వేసుకుని తర్వాత ఎదగబోతున్న తరం నవ్వుకుంటుంది.

వయసూ్సా, ప్రేమా ఒక్కటే ప్రధానం రెండు చోట్లా.. సినిమాలూ, హీరోలూ, హీరోయిన్లూ.. అప్పటి జనాభాకి విపరీతంగా నచ్చేస్తారు.. తర్వాత పాతబడిపోతారు.

• • •

ఏదో ఒక వయస్సులో, మానసిక స్థితిలో మన అనుభవంలోకి వచ్చి జ్ఞాపకంగా మిగిలిపోనున్న ప్రతీ అనుభూతినీ ఒడిసిపట్టుకోలేకా.. కోల్పోనూలేక నిస్తేజంగా ముందుకు సాగిపోయే సాధారణ మనుషులం. అలాగే మన అనుభూతుల్ని మిగతా ప్రపంచపు అనుభూతులతో పోల్చుకుంటూ, మన ఇష్టాయిష్టాలతో వారి ఇష్టాయిష్టాలు సరిపోలడం లేదని మొహం చిన్నబుచ్చుకునే అమాయకత్వం!!

# 5

ఎక్కడ చూసినా అందరూ అందర్నీ ప్రశ్నలతో నిలదీసేవాళ్లే..

విచిత్రమేమిటంటే ప్రశ్నకు సమాధానం వస్తుందన్న ఆశ ఎటూ వుండదు. దానికన్నా 'తామెంత బలంగా, లాజికల్‌గా, గంభీరంగా ప్రశ్నించగలిగాం' అన్నది ప్రదర్శించుకోవడానికే చాలామంది తాపత్రయం!

క్వశ్చన్ చేయడం ఓ గొప్ప అలవాటుగా చేయబడింది ప్రతీ ఒక్కరికీ చిన్నప్పటి నుండీ...! సమాధానం రాకపోయినా ఫర్లేదు.. అవతలి వ్యక్తి నోరు మూయిస్తే చాలు.. ఎక్కడ లేనీ సంతృప్తీ!

అందరూ అందర్నీ ప్రశ్నించడంలో తలమునకలైపోతే

**క్వశ్చన్ చేయడం ఓ గొప్ప అలవాటుగా చేయబడింది ప్రతీ ఒక్కరికీ చిన్నప్పటి నుండీ...! సమాధానం రాకపోయినా ఫర్లేదు.. అవతలి వ్యక్తి నోరు మూయిస్తే చాలు.. ఎక్కడ లేనీ సంతృప్తీ!**



సమాజానికి జవాబుదారీ అయ్యే వారెవ్వరు మిగులుతారు?

ప్రశ్నించడంకన్నా జవాబుదారీగా వుండడం ఈ సొసైటీకి చాలా అవసరం అన్న ఆలోచన మనకెందుకు తట్టట్లేదు?

సిరివెన్నెల 'నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని..' అని ఓ పాట రాసుకుంటే.. అది వినేసి.. మనల్ని కాకుండా మిగతా జనాల్ని ఉద్దేశించి రాశాడనుకుని కవర్ చేసుకుంటున్నాం.

అన్ని చోట్లా మనల్ని టెక్నిక్‌గా పక్కకు తప్పించుకుంటే.. మన అస్థిత్వం ఏం మిగులుతుంది ఈ ప్రపంచంలో..!?



# 6

**కూ**తురి సెల్‌ఫోన్‌లో అసభ్యకరమైన సంభాషణలు ఓ తండ్రి కంటపడితే...

ప్రశ్నించినా సరైన సమాధానం రాదని తెలిసి.. 'ఇదంతా కామన్..' అని అందరూ అనుకునే మాటల్ని బలవంతంగా తానూ డైజెస్ట్ చేసుకుని.. నిస్సహాయంగా చూస్తుండే తండ్రి పరిస్థితి ఎంత ఘోరం?

ఓ మిత్రుడితో మాటల్లో ఇలాంటి సంఘటన ఒకటి ప్రస్తావన వచ్చింది.

ఎంతకాడకూ.. ప్రతీ ఒక్కరూ 'నా ఇష్టం.. నా ఇష్టం' అని స్వేచ్ఛను అవసరానికి మించి లాగేసుకుని.. ఎవరూ క్వశ్చన్ చేయకుండా సమర్థించుకునేలా తయారవుతుంటే..

ఎవరి మాటా ఎవరూ విననంత మొండిగా తయారవుతుంటే.. అమ్మాయిలూ, అబ్బాయిలూ, తల్లులూ, తండ్రులూ, ఉద్యోగులూ, ప్రజలూ.. అందరూ వితండాన్ని తలకెక్కించుకుంటుంటే...

ఇక మాట వినే వాళ్లెవరున్నారు? ఈ సున్నితత్వం, విలువలూ నశిస్తున్న సమాజంలో?

ఇవన్నీ ఎక్కడికి దారితీస్తాయో.. ఈ మునక ఎక్కడ

**ఎవరి మాటా ఎవరూ విననంత మొండిగా తయారవుతుంటే.. అమ్మాయిలూ, అబ్బాయిలూ, తల్లులూ, తండ్రులూ, ఉద్యోగులూ, ప్రజలూ.. అందరూ వితండాన్ని తలకెక్కించుకుంటే... ఇక మాట వినే వాళ్లెవరున్నారు?**

తేలుతుందో నాకైతే స్పష్టత వుంది.

కానీ ఇలాంటివి జీర్ణించుకోలేని సమాజమూ, మనుషులూ నిరంతరం సంఘర్షణ పడుతూ ఎంతమంది వున్నారో.. వాళ్ల ఆవేదన ఏ కూతురికి, కొడుకుకి తలకెక్కుతుంది? ఏ సగటు మనిషికి అర్థమవుతుంది?

తిరగడం తప్పు లేదట.. ఇష్టమొచ్చినట్టు మాట్లాడుకోవడం తప్పు కాదట.. మోరల్స్ అంటే ఓ పాత చింతకాయ పచ్చడి అట..

• • •

సరే.. అంతా సూపరే.. అనుకుందాం..

మరి ఏ మోరల్స్ లేని వాళ్లనే పెళ్లి చేసుకుని సంతోషంగా వుండడానికి సిద్ధంగా వుండరేం?

మనం సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తూ.. దాన్ని ఎంజాయ్‌మెంట్ అనుకుంటే, స్వేచ్ఛ అనుకుంటే.. దాని ఫలితాలకూ ఎప్పుడో ఒకసారి బాధ్యత వహించవలసి వస్తుంది!!

**మనం సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తూ.. దాన్ని ఎంజాయ్‌మెంట్ అనుకుంటే, స్వేచ్ఛ అనుకుంటే.. దాని ఫలితాలకూ ఎప్పుడో ఒకసారి బాధ్యత వహించవలసి వస్తుంది!!**

# 7

**కొం**తమంది మేధావులకు దూరంగా వుండడం చాలా బెటర్..

వాళ్ల మేధస్సు మొత్తాన్నీ మనుషుల్నీ, మనల్నీ అంచనా వెయ్యడానికీ.. చిన్నచూపు చూడడానికీ.. పెదవి విరుపు నవ్వులకూ వెచ్చిస్తుంటారు.

మేధస్సు కన్నా మనిషీ, మానవత్వం ముఖ్యమని వారి మేధస్సుకి ఎప్పటికి అర్థమవుతుందో..

మనలాంటి అజ్ఞానులైన మనుషులే లేకపోతే వారి మేధస్సుకి ప్రత్యేకత కూడా ఎక్కడినుంచి వస్తుంది?



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Relations**

* * *